REGD. NO. A. 40

19-2-54 శుక్రవారం

ESTD: 1930
# జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 8 |
|---|---|---|

## స్టేట్ కౌన్సిల్ సభ్యత్వాలు

రేపు ఏప్రెల్ 2 తేదితో ఆంధ్రకు సంబంధించి రద్దయిపోతున్న నాలుగు స్టేట్ కౌన్సిల్ సభ్యత్వాలకు, మార్చిలో ఎన్నికలు జరుగబోతున్నవి. ఒక్కొక్కసీటుకు 28 ఓట్లు కావలసివుంటుంది. అందువల్ల యీ నాలుగు స్థానాల్లో కాంగ్రెస్‌కు ఖచ్చితంగా ఒక్క స్థానం వస్తుంది. ఇతరుల సహాయముంటే మరొకస్థానం కాంగ్రెస్ సంపాదించవచ్చు. కమ్యూనిస్టుపార్టీకి ఒకస్థానమొస్తుంది. మిగతది కమ్యూనిస్టుపార్టీకిగాని, ఇతర పార్టీలకుగాని రావచ్చు. ఇప్పుడు రద్దవుతున్న నాలుగుస్థానాల్లో 3 కాంగ్రెస్‌వి, ఒకటి కమ్యూనిస్టులది. కాంగ్రెస్‌కుక్రీ॥ అల్లూరు సత్యనారాయణరాజు, మొసలకంటి తిరుమలరావుగారలు వుండవచ్చునని వూహిస్తున్నారు. తిరుమలరావుగారు అప్పుడే రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుని దర్శించిగూడాపోయారు. వీరుగాక ప్రగడ కోటయ్యగారి అభ్యర్థిగా మరొకరు పోటీచేస్తారట.

# మద్యనిషేధరద్దు ప్రతిఘటనలో నెహ్రూసలహా?

## కళ్యాణికాంగ్రెస్‌లో తనసుకలుసుకొన్న ఆంధ్రకాంగ్రెస్‌నాయకులకిచ్చాడట

మద్యనిషేధం విషయంలో కమిటీ తన సూచనలను ఆంధ్రప్రభుత్వానికి అందజేసింది. సూచనల సారాంశం వూహాగానాలు తప్ప, రిపోర్టు యింకా ప్రకటింపబడలేదు.

కమిటీ యీ విషయమై పరిశీలన చేస్తుండగా మంత్రివర్గ సభ్యులమధ్యనే వాగ్వివాదాలు జరిగిన విషయం పాఠకులకు తెలియనిదిగాదు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం మద్యనిషేధాన్ని రద్దుచేయగూడదని స్పష్టంగా ప్రకటించడంతో మంత్రివర్గంలోని కాంగ్రెస్‌సభ్యులు ఒకధోరణిని, తక్కినసభ్యులుమరొకధోరణిని అవలంభించవలసివచ్చింది.

రాష్ట్రకాంగ్రెస్‌సంఘం యింత స్పష్టమైన ధోరణికి రావడానికి, పండిట్ నెహ్రూ సలహాయే కారణమని అభిజ్ఞవర్గాలంటున్నవి.

కళ్యాణి కాంగ్రెస్ సందర్భంలో, రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం మద్యనిషేధాన్ని గూర్చి చర్చించి, ఏ తీర్మానము చేయకుండా, మరురోజు కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూను కలుసుకొని, ఈ విషయంలో తాము అవలంభించదగిన ధోరణినిగూర్చి సలహా అడిగారని, ముప్పయి సంవత్సరాలుగా కాంగ్రెస్ ఆశయంగా వున్న యీ మద్యనిషేధాన్ని రద్దు చేయమని కోరడం భావ్యంకాదని వారు సలహాచెప్పారని, దాని పర్యవసానంగానే రాష్ట్ర కాంగ్రెసు యింత సుదృఢవైఖరినవలంభించిందని తెలుస్తున్నది.

### నెహ్రూ వ్యతిరేకికాడా?

మద్యనిషేధ పద్ధతికి అసలు ప్రధాని నెహ్రూ వ్యతిరేకి. ఈ ఆర్థిక యిబ్బందులలో దాన్ని నిషేధించడం యుక్తంకాదనే అభిప్రాయం వారిది. అందువల్లనే మద్రాసు రాష్ట్రములో మద్యనిషేధం అమలుజరిపేటప్పుడు తొందరపడరాదని వారు పలుసార్లు హెచ్చరించారుగూడా. ఈ విషయంలో చాల నెమ్మదిగా నడవడం శ్రేయస్కరమని వారు సలహా యిచ్చారు. బొంబాయిలో అమలుజరిగేటప్పుడు కూడా వారి సలహా యిదే. కాని యీ రాష్ట్ర ప్రభుత్వాలు దానిని పూర్తిగా అమలు జరిపాయి. దేశ ఆర్థికస్థితిదృష్ట్యా, దేశ పునర్నిర్మాణదృష్ట్యా ప్రొహిబిషన్ పద్ధతి పెట్టవద్దని వారు సలహాయిచ్చారుగాని, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రొహిబిషన్ను గాంధీజీ నిజమైన వారసులుగాబట్టి రద్దుచేయమని నెహ్రూ చెప్పలేకపోయారు.

### కమిటీ ఎందుకు?

రాష్ట్రకాంగ్రెస్ సంఘంగూడా యీవైఖ

● [illegible] 5 పేజీలో



11 తేది ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నెల్లూరులో ప్రాగ్రెసివ్ యూనియన్ గ్రంథాలయాన్ని చూచినసందర్భంలో, కార్యకర్తలతో తీయించుకున్నఫోటో.

ఎక్కువపంటకు ★ భూమిసత్తువకు

## పన్నె పెట్టిన ఎరువులు

## ఎముకలపొడి-ఎముకలజవ

భూమిలోని పంటకవసరమైన భాస్వరమును తగ్గిపోకుండా నిలువజేసి, భూమిని సారవంతముగ చేయుటయేగాక అధిక ఫలితాన్నిచ్చును.

| | | |
|---|---|---|
| ఎముకలపొడి | 224 పౌ॥ బస్తా | రూ 25-0-0 |
| ఎముకలజవ | 75 పౌ॥ బస్తా | రూ 7-0-0 |

—: గమనిక :—

పై ఎరువులు కొడవలూరులో మా మిల్లువద్దగాని, స్టోన్‌హౌసుపేటలోని మా కొట్టువద్దగాని (మార్కెట్‌కు ఎదురుగా) పై ధరలకే దొరుకును.

రైతుల సౌకర్యార్థమై విడవలూరులోను, అల్లూరులోను మా అమ్మకపు డిపోలు త్వరలో ఏర్పాటుచేస్తున్నాము.

—: తయారుచేయువారు :—

ఆంధ్రబోన్ మిల్లు కంపెనీ

కొడవలూరు (రైలుస్టేషన్ వద్ద)

# ఆర్డినెన్సుద్వారా ఇనాంరైతులకు రక్షణ-

## జిల్లాకాంగ్రెస్‌కమిటీ తీర్మానం

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 16 తేది సాయంకాలం శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది.

కాంగ్రెసు సభ్యులను చేర్పించుగడువును మార్చి ఆఖరువరకు పెంచవలసిందిగా రాష్ట్ర, భారత కాంగ్రెస్ సంఘాలను కోరుతూ తీర్మానించారు.

మద్యనిషేధాన్ని రద్దుపరచకుండా, కట్టుదిట్టంగా అమలు జరపాలని, దానికి మద్యనిషేధమందు పూర్తి విశ్వాసం కలిగిన సేవా సంఘముల సహాయాన్ని తీసుకోవాలని, టీపి కల్లు లైసెన్సులను పూర్తిగా రద్దుపరచాలని, కల్లుగీతవారికి ప్రభుత్వం సహాయపడాలని మరో తీర్మానంలో కోరారు.

ఇటీవల కోర్టుతీర్పులమూలముగా ఇనాం రైతులకు అన్యాయం జరుగుతున్నదికాబట్టి, ఆర్డినెన్సుద్వారా వారి హక్కులు రక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిజేశారు.

వ్యవసాయమునకు లాయకైన బంజరు భూములను, వ్యవసాయమే జీవనాధారంగా కలిగిన పేదరైతులకు వెంటనే పట్టాలతో గూడా పంచవలెనని సూచించబడింది.

ఉదయగిరిలో లేడీడాక్టరును నియమించవలసిందిగాగూడా కోరుతూ తీర్మానించబడింది.

ఈ కార్యవర్గ సమావేశంలో తాలూకా, టౌను కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులుగూడా పాల్గొనిరి.

—సూ. వి.

# 'కుంభమేళ' దురదృష్టకరమైన సంఘటనే- కాని దానిని పార్టీల రాజకీయ ప్రచారానికి వినియోగించుకోడమా?

ఈ సంవత్సరం జరిగిన ప్రయాగ కుంభమేళోత్సవం జాతీయ ప్రాముఖ్యం వహించింది. 40 లక్షల జనం యీ పుణ్యపర్వంలో పాల్గొనడమే దాని ప్రాముఖ్యతకు నిదర్శనం. ప్రభుత్వం అదనపు రైల్వేవసతుల ద్వారాను, యాత్రికుల పన్నుల ద్వారాను ఆదాయం గడించింది. దురదృష్టవశాత్తు విషాద సంఘటనలు జరిగి అనేకమంది మరణించటం సంభవించింది. దేశం మొత్తం ఈ దుర్మరణానికి పాల్పడినవారికి సంతాపం తెలిపింది. అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షాన విచారణసంఘం నియ

**పర్యాలోకనం**

★


మింపబడివుంది యు. పి. ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తమవిచారాన్ని ప్రకటించారుకూడా. ప్రధాని నెహ్రూ విచారణసంఘం నివేదిక అందిన వెంటనే యీ విషయమై చర్చించుటకు పార్లమెంటుకు అవకాశమిస్తామని చెప్పారుకూడా. ప్రతిపక్షాలు ముఖ్యంగా కమ్యూనిస్టులు, హిందూమహాసభవారు పార్లమెంటులో చేసిన వాకౌట్ చర్య అనుచితమైనది. ఈలాంటి జాతీయ దుస్సంఘటనలను తమ పార్టీ ప్రచారలక్ష్యాలకు వినియోగించదలచడం మన్నించదగింది కాదు.

❊

## పెప్సూ ఎన్నికలు

గతవారం దేశంయావత్తూ తిరువాన్కూరు కొచ్చిన్ ఎన్నికల సంరంభంపై తన దృష్టిని సారించియుండినది. అచ్చట 15 తేది నుండి పోలింగు ప్రారంభమై శాంతియుతంగా ఎన్నికలు జరిగిపోతున్నవి. వచ్చేవారం పెప్సూ రాష్ట్రంలో ఎన్నికలు జరుగనున్నాయి. తిరువాన్కూరు కొచ్చిన్లో జరిగినంత వుధృతంగా ఎన్నికల ప్రచారం లేకపోయినా, నెహ్రూగారి పర్యటనతో అచ్చటకూడా ఎన్నికల జ్వరం హెచ్చింది. పెప్సూలో 60 స్థానాలకు కాంగ్రెసు పోటీచేస్తున్నది. కాంగ్రెసుతో ప్రధానంగా అకాలీపార్టీ; కమ్యూనిస్టులు, ఫార్వర్డుబ్లాకు, రామరాజ్యపరిషత్ అనే అతివాద అకాలీలముఠా తదితర వామపక్షాల ఐక్య సంఘటన- పోటీచేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులుకూడా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కమ్యూనిస్టుల గలభాకు అనవసర ప్రాధాన్యం యివ్వజాలరేగాని, రాష్ట్రపతి పరిపాలనలో పరిస్థితులు చక్కబడినాయి. ప్రజలు కాంగ్రెసువైపే మొగ్గుచూపుతున్నారు. పెప్సూ మనకు సరిహద్దు రాష్ట్రం కాబట్టి అమెరికా- పాకిస్థాను సైనికసంధి దృష్ట్యా ఇండియా - పాకిస్థాను స్నేహసంబంధాలు చెడిపోవున్న ప్రస్తుత తరుణంలో పెప్సూ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం వహిస్తాయనుటలో సందేహంలేదు.

❊



ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సైనిక విన్యాసాలు

# గూడూరుఆస్పత్రిలో క్రొత్తవార్డు

## దాత గుంపెర్ల సుబ్బరాయులుశెట్టి ఔదార్యాన్నిగూర్చి శ్రీ గోపాలరెడ్డి, ఆరోగ్యమంత్రి సంజీవయ్యగార్ల ప్రశంస



మంత్రి శ్రీ డి. సంజీవయ్య

గూడూరు పట్టణ ప్రముఖుడు, వదాన్యుడు అగు శ్రీ గుంపెర్ల సుబ్బరాయులుశెట్టి తన సతీమణి కీ|| శే|| లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం రు. 25 వేలు ఖర్చుచేసి నిర్మించి యిచ్చిన 10 పడకలుగల "రాయులువార్డు" ప్రారంభోత్సవాన్ని 15 తేది సాయంకాలం 5.30 గం||కు ఆంధ్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు జరిపారు. ప్రారంభోత్సవ సభకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షతవహించారు.

గూడూరు గవర్నమెంటు ఆసుపత్రి సలహా సంఘాధ్యక్షులగు గూడూరు సబ్ కలెక్టరు శ్రీ వి. సుందరేశంగారు గూడూరు పట్టణ ప్రాముఖ్యందృష్ట్యా గూడూరు ఆసుపత్రి అభివృద్ధి విషయమై ముచ్చటిస్తూ, జనరల్ వార్డు కట్టించియిచ్చిన గుంపెర్ల సుబ్బరాయులుశెట్టి గారిని అభినందిస్తూ ఆసుపత్రికి, ఒక యక్స్ రే యంత్రము, ఆపరేషన్ థియేటరు, విద్యుచ్ఛక్తి ఏర్పాటులు, టెలిఫోన్ సౌకర్యం, ఒక అంబులెన్సువాను, అదనంగా ఒక డాక్టరు, కాంపౌండరున్నూ అవసరమైయున్నవని చెప్పారు. జిల్లా మెడికల్ ఆఫీసరు కెప్టెన్ హేమచంద్ర 1900 లో ప్రారంభమైన గూడూరు ఆసుపత్రి చరిత్రను వివరించారు. మొంగిలి మోహన్ అనే విద్యార్థి పంచరత్న పద్యములను చదివిరి. మనుబోలు రంగారెడ్డిగారు ఆసుపత్రిలో పనిచేయు డాక్టరు రామచంద్రరావు గారి నిర్విరామసేవను కొనియాడారు. రైతుల తాలూకు బోర్డులో తీర్మానించి చేసియున్న 68 వేలనిధినుండి ఆపరేషన్ థియేటరుకు రు 18 వేలు, కాలేజి నిర్మాణమునకు కొరకు రు 50 లు యిస్తామని శ్రీ రంగారెడ్డిగారు సభలో ప్రకటించిరి.

శ్రీ గోపాలరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో గూడూరు ఆసుపత్రి అభివృద్ధిని ప్రశంసిస్తూ శ్రీ గుంపెర్ల సుబ్బరాయులుగారి దాతృత్వమును, ఔదార్యాన్ని మిక్కిలి కొనియాడిరి. ఈ రాయులువార్డులో చికిత్సపొందిన రోగులు శ్రీ సుబ్బరాయులుశెట్టిగారిని ఎప్పుడూ సంస్మరిస్తూ వుంటారని, ఈ వార్డు వారి సంస్మరణ

● కొరకు 4 పేజీలో

## ప్రభుత్వాల బడ్జెటులు

ఈ వారం ఇండియా పార్లమెంటు, వుత్తర ప్రదేశ్, బీహారురాష్ట్ర శాసనసభలు సమావేశమై తమ వార్షిక బడ్జెటులను ప్రవేశపెట్టినవి. వచ్చేవారం ఇతర శాసనసభలు సమావేశమై తమబడ్జెటులను ప్రవేశపెట్టుతున్నవి. ప్రతిరాష్ట్ర ప్రభుత్వం లోటుబడ్జెటునే చూపిస్తున్నది. ప్రథమ పంచవర్ష ప్రణాళిక నాల్గవ సంవత్సరంలో యీ ఏడు రు 600 కోట్లు అభివృద్ధిప్రణాళికలకు ఖర్చు చేయబడనున్నదని తెలుస్తున్నది. ఇంత పెద్ద మొత్తం దేశాభివృద్ధికి

—కొరకు 4 పేజీలో




ఆరోగ్యప్రదాయిని

జీవామృతము వాడుటవలన బలహీనదేహము లకు బలమును దుర్బల వీర్యులకు పటుత్వమును, నిద్రాహీనులకు సుఖ నిద్రయు, నరములబోగుకు కండపుష్టియు, మందకొడిగ నుండువారికి ఉల్లాసమును, జ్ఞాపకహీనులకు జ్ఞాపకశక్తియు, రక్తహీనులకు క్రొత్త రక్తమును, జీర్ణశక్తిలేనివారికి జఠరదీప్తియు, పాలిపోయినవారికి తేజస్సును మొదలగు అసంఖ్యాకములైన సుగుణములు ఎన్నియో గలుగును. స్త్రీ-పురుషులెల్లరు వయోభేదములేక ఎల్లకాలములయందు సేవింపదగిన దివ్యమైన టానిక్.

జీవామృతం

కండపుష్టికి - జవసత్వములకు

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్,

మదరాసు - 17.

